విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 10, జూన్ 2023

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - నంద్యాల : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు నియంతృత్వ,మతోన్మాద, అవినీతి, మోస పూరిత, ప్రజా వ్యతిరేక విధా నాలపై ప్రభుత్వం మెడలు వచ్చేందుకు ఉధృతమైన పోరాటాలు చేసేందుకు సన్నద్ధం కావాలి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వరావు పిలు పుచ్చారు. శుక్రవారం సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గం సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మోట రాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముప్పాల మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రాక ముందు నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇచ్చి అభివృద్ధి లో ఉన్న ఆంధ్రప్రదేశ్ను ఆదుకుంటామని చెప్పి తొమ్మిది సంవత్స రాలు కావస్తున్న ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ఎన్నో త్యాగాలను చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు బీజేపీ సిద్ధమైన తరుణంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేటి వరకు ఆందోళన నిర్వహిస్తున్న విమర్శం వర్తించుకోకపోవడం దారుణ మన్నారు. ఈనెల 11వ తేదీ హోంమంత్రి అమిత్ షా విశాఖకు వస్తున్నారని,విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ ఆపాలని కోరుతూ సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో 11వ తేదీ రాష్ట్రంలోని అన్ని కేంద్రాలలో నిరసనలను తెలియజేసేం దుకు సన్నద్ధమవుతు న్నామ న్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో నైనలేసు స్థానిక సంస్థలపై ప్రజా పోరాటాల ద్వారా సీపీఐ ప్రజా సంఘాలను బలపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, కె.రాధాకృష్ణ, ప్రసాద్,సుగుణమ్మ,భాస్కర్,ధనుంజయుడు పాల్గొన్నారు.

12 నాటికి నాడు నేడు పనులు పూర్తి

విశాలాంధ్ర - రుద్రవరం : ఈనెల 12 నాటికి నాడు నేడు పనులను పూర్తి చేసి విధంగా చర్యలు తీసుకో వాలని జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసే జగనన్న విద్యా కిట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 1496 పాఠశాలలు ఉండగా ఒక లక్ష 82వేల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. 18లక్షల పుస్తకాలు అవసరం కాగా ప్రస్తుతం 10లక్షల 50వేల పుస్తకాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలోనే మిగిలిన పుస్తకాలు,జగనన్న కిట్లు వస్తాయని వచ్చిన వెంటనే కిట్లను పరిశీలించి విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈమె వెంట మండల విద్యాధికారి కోటయ్య, సీఆర్పీలు ఉన్నారు.

పరిపాలనాధికారిగా భరణి కుమారి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారిగా భరణి కుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా విధులు నిర్వ హిస్తున్న చంద్ర శేఖర్ సాధారణ బదిలీలో భాగంగా గడివేముల మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. వెలుగోడు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న భరణి కుమారి పదోన్నతి పొంది చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా బాధ్యతలు చేపట్టారు. అందరికి అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని తెలిపారు.

సబ్సిడీ విత్తనాలను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-డోన్ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు ఉపయోగించుకోవాలని సర్పంచ్ విద్య అన్నారు. శుక్రవారం యు.కొత్తపల్లి గ్రామం లో రైతులకు సబ్సిడీ క్రింద వేరుశనగ(కె6 రకం) విత్తనాలను గ్రామ సర్పంచ్ విద్య ఆధ్వర్యంలో విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేరుశెనగ, పూర్తి ధర 9800 క్వింటాం, అయితే ప్రభుత్వం 40% సబ్సిడీ తో పోను 5580 క్వింటాల, వైయస్సార్ ప్రభుత్వం రైతులకు విత్తన సరఫరా సకాలం లో గ్రామంలోనే రైతు భరోసా కేంద్రం నందు ఇవ్వడం చాలా సంతోషంగా వుంది. అని అదేవిధంగా రసాయన ఎరువుల కూడా లభిస్తాయని,కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు, గ్రామ నాయకులు, కన్వీనర్ మిన్నల హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, నబి రసూల్, రాము చంద్రుడు, రైతు భరోసా యంపీఈ ఒ నరసింహులు పాల్గొన్నారు.

11న ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 11వ తేదిన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ నాగ సుబ్బారాయుడు శుక్రవారం తెలిపారు.ఆయన మాట్లాడుతూ 2023–2024 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు పాఠశాలకు చేరుకోవాలని అన్నారు. ఇస్కాల నుండి పాఠశాల వరకు విద్యార్థిని విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. పరీక్ష హాలుకు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకురావాలని అన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న పనులు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : మండలంలోని ఎన్నో గ్రామాల సచివాలయాల నుండి వచ్చిన భూ సమస్యలకు పరిష్కారం చూపడంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పనులు పూర్తి చేయక పోవడంతో ఈ కార్యాలయంలో పనులు కొనసా.గుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ముఖ్యంగా మ్యుటేషన్, ఆన్లైన్ పేర్లు నమోదు, రిజిస్టర్ ఒకరి పేరుతో ఉండి ఆన్లైన్ మరొకరు ఉండడం, ఈ పాస్ బుక్ వంటి సమస్యలు పరి ష్కారం కాకుండా నెలలు, సంవత్సరాల కాలం జరుగుతున్న ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా తయారయింది. సమస్యల పరిష్కారానికి అటు గ్రామ సచివాలయాలకు ఇటు తాహ సిల్దార్ కార్యాలయానికి భూ సమస్యల బాధితులు, రైతులు తిరగలేక అటు సమయాన్ని ఇటు ధన వ్యయాన్ని భరించలేక గ్రామాల నుండి వచ్చేవారు తీవ్ర నిరాశతో వెను తిరిగి వెలుతున్నారు. ఒకవేళ అధికారులు అందుబాటులో ఉన్న భూ పరిశీలన చేయవలసిన నెపంతో సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని భూ బాధితులు వాపోతున్నారు. విచారణ పేరుతో తీవ్ర జాప్యం..... ఎన్నో వ్యయ ప్రయాసలతో తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి ఏదో ఒక వంకతో పలుమార్లు తిప్పడంతో సమస్యల పరిష్కారం కాక నిరుపేద రైతులు ఆవేదన చెందుతూ ఇక్కడ పనులు జరగాలంటే మధ్యవర్తులైన ఉండాలి లేదా అధికార పార్టీ వారి నుండి సిఫారసు ఉంటేనే పనులు జరుగుతాయని లేదంటే చెప్పులు అరిగేలా తిరిగినా ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య లను తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చిన సంబంధిత అధికారులకు పంపి వేయడంతో దులుపుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న చోట నే పరిస్థితి ఇలా ఉంటే మిగతా చోట పరిస్థితులు ఎలా ఉంటాయని సమస్యల పరిష్కారంగాని బాధితులు భయాలంగానే బాధ ను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర - పాములపాడు : కడుపు నొప్పి తల లేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఇసుకల గ్రామంలో ఎస్ఐ అశోక్ వివరాల మేరకు ఇస్కాల గ్రామానికి చెందిన హిరణ కుమార్, వయస్సు 22 సంవత్సరాల అను వ్యక్తి కి సుమారు రెండు సంవత్సరాల నుండి కడుపు నొప్పి ఉండడంతో తట్టుకోలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈరోజు తెల్లవారుజామున సుమారు 02.00 గంటల ప్రాంతంలో దీనితో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి పుష్పావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని కనుమ కింది కొట్టాల గ్రామ సమీపంలో మహిళ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతుంది. వివరాలలోనికి వెళితే ప్యాపిలి మండల మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన చల్లా గుర్రమ్మ (46) కి 5 సంవత్సరాల క్రితం క్యాన్సర్ బారినపడింది. కొడుకు వెంకట సాయి వాటర్ గ్రిడ్ పని నిమిత్తం బేతంచెర్ల లో పని చేస్తుండడంతో ఇక్కడే సమీపంలో ఉన్న కనుమకింది కొట్టాల గ్రామంలో జీవితం పై విరక్తి చెంది చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శంకర్ నాయక్ కేసు నమోదు చేసి, శవ పరీక్ష నిమిత్తం భౌతిక కాయాన్ని బనగానపల్లె కు తరలించారు.

ఘనంగా ఎస్టీయు ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయం నందు 77వ ఎస్టీయు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అజాంబేగ్ అధ్యక్షతన సంఘ పతాకాన్ని ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎస్టీయు సంఘ నాయకులు ఉద్యమాల ద్వారా పెరివిజన్ కమిషన్ ఏర్పాటు, మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, అప్రెంటిస్ విధానం రద్దు వంటి ఎన్నో సమస్యలు పరిష్కరించారన్నారు. సంఘ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు,జయప్రకాష్,తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, బంగారురెడ్డి, ఖాదర్ వలి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసరెడ్డిలను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి,ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,నాగేంద్రకుమార్,నరసింహరావు,శ్రీనివాసరావు, రంగస్వామి, సాంబయ్య, డోన్ శ్రీనివాసులు, వై శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్యాపిలి : పట్టణంలో శుక్రవారం స్థానిక ఎస్టీయు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్టీయు 77వ ఆవిర్భావ దినో త్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటేష్ నాయక్ ఎస్టీయు సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జూన్ 9, 1947 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల అందరి వాణిగా ఆవిర్భవించి ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థా నంలో 76 సం.లు జయప్రదంగా పూర్తి చేసుకొని 77వ వడిలోకి అడుగిడుతున్న ఎస్టీయూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సంక్షేమం కోసం,విద్యారంగం అభి వృద్ధికి ఎంతో కృషి చేసిందని స్వయం పోరాటాలు, ఐక్య ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ఇస్తూ విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పై పోరాటాలు చేసే సం ఘం ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ అనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు చిన్నపరెడ్డి,హాజీ మస్తాన్ వలి,ఓబులేసు, విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డయేరియా పై అవగాహన

విశాలాంధ్ర - అవుకు : ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ యమునా ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయేరియా పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యమునా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు డయేరియా బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 4235 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని అందరికీ ఆశ కార్యకర్తలచే ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు అంగన్వాడి సెంటర్ల నందు ఓఆర్ఎస్ మరియు జింక్ కార్నర్లను ఏర్పాటు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డయేరియా వచ్చిన పిల్లలకు తప్పనిసరిగా ఓఆర్ఎస్ ద్రావణంతో పాటు 14 రోజులు జింక్ వాడాలని అన్నారు. డయేరియా తగ్గిన 14 రోజులపాటు జింకు తప్పనిసరిగా వాడాలని అన్నారు. డయేరియా వ్యాధి రాకుండా తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రపరచుకో వాల ని, క్లోరినేషన్ చేసిన నీటిని త్రాగాలని అన్నారు. పీహెచ్ఎన్ మల్లీశ్వరి, హెల్త్ సూపర్వైజర్లు కమల్ సాహెబ్, వేణు గోపాల్ రాజు, తెరెసమ్మ, ఆశ కార్యకర్తలు జ్యోత్స్న,దానమ్మ,కమిటీ హెల్త్ ఆఫీసర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధాన కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.మనజి ర్ జిలాని సమూన్ వైద్య సిబ్బందిని ఆదేశించా రు. శుక్రవారం నంద్యాల మండలం చాపిరే వుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పోలూరు విలేజ్ హెల్త్ క్లినిక్ నందు డాక్టర్ ఉదయసంధ్య నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని,గోస్పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కానాల సచివాలయంలో వైద్యాధికారి గోపాల్ నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా అన్ని వైద్య సేవలు అందించడంతోపాటు అత్యవసరమైన మందులను కూడా సరఫరా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగులకు చేస్తున్న 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి, రోగ నిర్ధారణ జరిగిన పేషంట్లకు వైద్యుల సలహా మేరకు ఇస్తున్న మందుల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హైరిస్క్ గర్భవతులకు చేస్తున్న హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు, వారికి పంపిణీ చేస్తున్న ఐరన్ ఫోలిక్ మాత్రల గురించి, అభా కింద గర్భవతులకు ఐ. డి.ల క్రియేషన్ గురించి, ఓపికి వచ్చిన పేషంట్ల పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, విధులలో అలసత్వం చూపకుండా సక్రమంగా నమోదు చేస్తూ సమయపాలన పాటించాలన్నారు.

ఇన్చార్జి ఎంపీడీఓగా సుబ్రహ్మణ్యం శర్మ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల పరిషత్ కార్యాల యంలో ఇన్చార్జి ఎంపీడీవోగా సుబ్రమణ్యం శర్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నందికొట్కూరు మండ ల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డిగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం శర్మను జూపాడు బంగ్లా ఈ ఓ ఆర్ డి బదిలీ చేశారు. జిల్లా అధికారుల ఆదేశాలతో ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యత చేపట్టారు. జూపాడు బంగ్లాలో ఈఓఆర్డిగా పనిచేస్తున్న మనీ మంజరి పదో న్నతి పై ఎంపీడీవోగా పత్తికొండకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న మంజులవాణి డి జి పి ఓ గా నంద్యాలకు పదోన్నతి పై వెళ్లారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తానని వారు తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : జనసేన కార్యకర్తలకు పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని నియోజకవర్గ నాయ కులు మైలేరి మల్లయ్య అన్నారు. మండలంలోని కొండుపల్లె గ్రామానికి చెందిన సతీష్ అనే జనసేన కార్యకర్త ఇటీవల ప్రమాదంలో వెన్నుపూస దెబ్బ తినడంతో కాళ్లు, చేతులు పనిచేయలేదు. విషయాన్ని తెలుసుకున్న మల్లయ్య శుక్రవారం గ్రామానికి చేరుకుని సతీష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలోని అధినాయకులతో చర్చించి సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆకుల సురేంద్ర, వెంకటసుబ్బయ్య, రాజారాం, అంజనేయులు, నగేంద్ర, గురప్ప, పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-డోన్ : రాష్ట్రంలో టిడిపి పార్టీ గెలుపే లక్ష్యం గా పనిచేయాలని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జాతీయ తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోని విడుదల చేసిన సంక్షేమ పథకాలు పై "భవిష్యత్తు పై గ్యారంటీ నియోజకవర్గ చర్చా వేదిక" కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, బేతంచెర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఉన్నాం ఎల్లనాగయ్య, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రాముసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కాట మయ్య,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ... నేడు వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి లేక, ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతూ, రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలును సామాన్య ప్రజలకు తెలియజేయాలన్నారు.మహానాడు కార్యక్రమంలో నారా చంద్రబాబునాయుడు గారు విడుదల చేసిన మేనిపెస్టో... మహాశక్తి పథకం కింద 18ఏళ్ళు నిండిన స్త్రీకి "ఆడబిడ్డ నిధి" కింద నెలకు 1500/- రూపాయలు అందిస్తామని,తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000/- రూపాయలు అందిస్తామని చెప్పారన్నారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలకు టిక్కెట్టు లేని ప్రయాణం కల్పిస్తామని. నిరుద్యోగ యువతకు ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతినిరుద్యోగి యోగాలు రని కింద నెలకు 3000 రూపాయలు,అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని,బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్,ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను చేస్తామన్నారు. విషయాన్ని ప్రజలకు తెలియజేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తెచ్చుకొని నారా చంద్రబాబు నాయుడి ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా కమిటీ అధ్యక్షులు మాధవస్వామి గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్ భట్, మద్దిలేటి రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి , టిడిపి నాయకులు కాశ్మర తిరుమలేష్ చౌదరి,మాజీ ఎంపీపీ వెంకట నారాయణ గౌడ్, గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

అహోబిలేసున్ని దర్శించుకున్న ఏవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ, దిగువ అహోబిలాలలో కొలువైన జ్వాల లక్ష్మీనరసింహస్వామి,ప్రహ్లాద వరద స్వాములను, అమ్మవార్లను రాష్ట్ర విజయభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు.ఆలయ అధికారులు ఏవి సుబ్బారెడ్డి కి స్వాగతం లికి ఆయన గోత్రనామాలతో ప్రత్యేక పూజలను చేశారు .అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను ఏవి సుబ్బారెడ్డి కి అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఆళ్లగడ్డకు చెందిన ఏవి సుబ్బారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

అధికారుల సూచనతో అధిక దిగుబడి పొందండి

విశాలాంధ్ర - వెలుగోడు : రైతులు అధికారుల సూచనతో అధిక దిగుబడులు సాధించాలని అధికారులు తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, పశుసంవర్ధక అధికారి సుధాకర్ రెడ్డి, సిరికల్చర్ అధికారి రాజశేఖర్, ఆగ్రోనామి శాస్త్రవేత్తలు సుధాకర్, రవిగౌడ్, ఏఈ ఓలు, వివిఎలు, ఎంపీఈవోలు,సలహా మండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023 గుర్తిస్తూ సభ్యులకు వివరించడం జరిగింది. ప్రతి ఆర్బీకేను మట్టి నమూనా సేకరణ లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. కౌలు రైతులు సీసీఆర్సి కార్డులను తప్పనిసరిగా పొందాలన్నారు.రైతులు వచ్చి రొట్ట ఎరువుల ను విధిగా వేసుకోవాలని సూచించారు.ఈ సంవత్సరం నుంచి రైతులకు సాటిలైట్ బేస్డ్ ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.వైఎస్ ఆర్ పశు నష్ట పరిహారం కింద నాటు పశువుల కు రూ. 198 లు , ఫారం పశువుల కు రూ.398 లు ప్రీమియం చెల్లించి పశువులు చనిపో యిన పుడు ఇన్సూరెన్స్ క్లయిం చేసుకోవచ్చు అని తెలియజేశారు.వైఎస్ ఆర్ మినీ గోకులం అప్లికేషన్స్ త్వరలో మంజూరు అవుతాయని తెలిపారు. కందులు, మినుములు, పెసలు, కొర్ర, రాగులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ కింద అందజేస్తామని, మొక్కజొన్న, బోయరేయల విత్తనాలు లాన్ పనిచేయక పోవడం వల్ల , కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు పొందలేక పోయారని తెలిపారు.

ఆత్మకూరు టౌన్ : మండలంలోని మండల వ్యవ సాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రం నందు ఖరీఫ్ కి సంబంధించి ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగింది. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా సీసీ ఆర్ సి కార్డు పొంది, వ్యవసాయ పథకాలైన రైతు భరోసా, పంట మద్దతు ధర, పంటల బీమా లాంటి ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. జిల్లా అడ్వైజరీ బోర్డు మెంబర్ రామమోహన్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి శివసాగర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి చందన, పట్టు పరిశ్రమ అధికారి అరుణ, మండల అడ్వైజరీ బోర్డు మెంబర్స్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో వల్ల లాభం చేకూరుతుంది

విశాలాంధ్ర - బన గానపల్లి : మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వల్ల అన్ని రంగాల ప్రజలకు, యువతకు లాభం చేకూరుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ ఇస్తూ ఎన్నికలకు సంవత్సరం ముందే మొదటి విడత మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని వాటిలోని ఒక్కొక్క అంశం గురించి గ్రామాలలో ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత టిడిపి నాయకులకు కార్యకర్తలకు కలదని వారికి దిశ నిర్దేశం చేయడం జరిగింది. మరియు మళ్లీరాష్ట్రం సంక్షేమ పథకాలు అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దక్కిందన్నారు. వచ్చే 2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిందని ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల వాణిజ్య విభాగ్య చైర్మన్ టంగుటూరి సీనయ్య, కొలిమిగుండ్ల మండల మాజీ రామేశ్వర్ రెడ్డి, మద్దిలేటి పట్టణ ఉపసర్పంచ్ పురనుద్దీన్, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు బొబ్బుల గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, క్లైపే రఘునాథ్ రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, ఎరుకలచెర్ల భాస్కర్ రెడ్డి, మిట్టపల్లి సర్పంచ్ రవి శేఖర్ రెడ్డి, సుబ్బేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, బండి మౌళీశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటరమణ నాయక్, భూషణ్, ఉగ్రసేనారెడ్డి, అర్జెత్ కలాం, సలాం, ఇస్మాయిల్ ఖాన్, గుండం విజయ నాగేశ్వర్ రెడ్డి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ శ్రీనివాసులు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. స్పందనలో వచ్చిన అర్జీలు అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమం పై తహసిల్దార్ హరినాధరావును అడిగి తెలుసుకున్నారు. స్పందనలో వచ్చిన అర్జీల పట్ల వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకానికి సంబంధించి జరిగిన భూ సర్వేలో సర్వేయర్లతో సమీక్షించారు.గృహహక్కు యజమాను ల పత్రాలను త్వరగా సిద్ధం చేసి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు చేపట్టాలని సర్వేయర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తి దారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని తెలుగు ఏపిఎం అ అంబమ్మ అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం అంబమ్మ మాట్లాడుతూ రెగ్యులర్ గా తీసుకున్న అప్పులు సక్రమంగా కట్టాలని, అప్పులకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేయాలని ఆమె చెప్పారు . అనంతరం ఈ సమావేశానికి ఇ జడ్పీఎస్ఎఫ్ కాలేజీ ఆర్డినేటర్ బాలస్వామి హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలంటే అని రైతులకు వివరించారు .నేడు మనం తినే ఆహారంలో కలుషితం అయినా ఆహారాన్ని తింటూ రోగాలా బారిన పడ్తున్నాము అని వారు తెలియజేశారు. రైతులు అందరు ప్రకృతి వ్యవసాయం చేయాలని వారికి సూచించారు. అనంతరం ఏరియా అడినేటర్ నిరిగిరి దేశయ్య మాట్లాడుతూ వ్యవసాయానికి తీసుకున్న అప్పులు సక్రమంగా వసూలు చేయాలని, సిబ్బందికి తెలియజేశారు. సిబ్బంది అందరు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించాలని, కొత్త గ్రూపులు ఏర్పాటు చేయాలని అప్పుసులను కమిటీ సభ్యులు అందరూ బాగా పనిచేయాలని వారికి సూచించారు. అనంతరం 6 రైతు సంఘాలకు గ్రూపులకు 9 లక్షల రూపాయల చెక్కు అందించడం జరిగింది. సీసీలు కర్రెన్న, ఫీల్డ్ మేనేజర్లు బాలస్వామి ,నాగన్న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 10, జూన్ 2023

ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం కై సమరశీల పోరాటానికి సిద్ధం కావాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, నియోజకవర్గాలలో 40వేల ఎకరాలకు సాగునీరు 1.20 లక్షల జనాభాకు తాగునీరు అందించే రాజోలి బండ డైవర్ట్ స్కీం (ఆర్డీఎస్) కుడి కాలువ నిర్మాణాని కై సీపీఐ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు.సీపీఐ కార్యాలయం లో నియోజవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సీపీఐ ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బీటీ.చిన్నన్న అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి నాలుగేళ్ల పూర్తయినప్పటికీ ఈ జిల్లాలో ఉన్నటువంటి వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు ఆర్డిఎస్ కుడికాలువ నిర్మాణ పను లు ఇప్పటివరకు ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో ఇప్పుడు వరకు ఈ జిల్లాలో ఏ ఒక్క నియోజకవర్గంలో కూడా ఇండ్లు పూర్తి కాలేదని కేవలం ప్రచార ఆర్భాటానికే జగనన్న కాలనీలనీ, టిడ్కో గృహాలు జిల్లాలో ప్రజలకు పంపిణీ చేయకుండా ప్రభుత్వం పేదలకు అందని ద్రాక్షగా మార్చిందని ఆయన తెలిపారు.ఈనెల 20,21 తేదీలలో సీపీఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు పత్తికొ ండ నిర్వ హించడం జరుగుతుందన్నారు. సీపీఐ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, సీపీఐ జిల్లా నాయకులు భాస్కర్‌యాదవ్, సీపీఐ గోనె గండ్ల మండల కార్యదర్శి నాగప్ప, సీపీఐసీనియర్‌నాయకులుబజారి, కెసి జబ్బర్, దాదావలి,రాజీవ్,రంగస్వామి,బాలు,మహిళాసంఘంనాయకురాలు ఈరమ్మ, నాగవేణి సీపీఐ నాయకులు మల్లికార్జున గౌడ్,వీరేష్, బిజీ.వెంకటేష్,సుంకన్న,నరసింహచారి, హనుమంతు,శాంతప్పవిజయ్,నాగేంద్ర, జయరాం,నర్సింలు, లచ్చప్ప, పాల్గొన్నారు.

చేనేత కార్మికులు చేపట్టిన ఆందోళనకు మద్దతు

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 19వ తేదిన చేనేత కార్మికులు చేపట్టిన ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు తెలిచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె .రామాంజనేయులు, శుక్రవారం ఒక ప్రకటనలో తెలి జేశారు. ఇటీవల చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్న ధర్మ వరంలో పెద్ద ఎత్తున ఆందోళన చెప్పట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కానీ, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఏ మాత్రం స్పందించలేదు.11 రకాల చేనేత వస్త్రాలను కేవలం చేనేత కార్మికులు మాత్రమే తయారు చేయాలనీ రిజర్వేషన్ కల్పించినప్పటికి అమలు కాలేదు. చేనేత కార్మికులు నేసిన వస్త్రాలు కొనుగోలు చేయకపోవడం వల్ల నిల్వలు పేరుకొని పొయ్యాయన్నారు. దీనివల్ల చేనేత కార్మికులకు ఉపాధి కోల్పోవడం జరిగింది. అందుకే 11రకాల చేనేత వస్త్రాలపై చేనేత రిజర్వేషన్లు అమలు చేయాలనీ, చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేయాలనీ, సొసైటీలకు ఆప్కో ఇవ్వాల్సిన బకా యిలు చెల్లించాలని, సబ్సిడీలు కొనసాగించాలని, వస్త్రాలపై రీడేట్ ఇచ్చి చేనేత వస్త్రాలపై అమ్మకాలను ప్రోత్సహించాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం పిలుపును జయప్రదం చేయాలనీ రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

అనారోగ్యానికి గురైన సీపీఐ సీనియర్ నాయకుడు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని బైచిగేరి గ్రామంలో సీపీఐ మాజీ ఎంపీటీసీ ,సీనియర్ నాయకులు కామ్రేడ్ ఈరన్న అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు కల్లుబావిరాజు,రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈరన్న హయాంలో అధికార పక్షాలకు ఎదురొడ్డి పోరాటాలు చేసే వారని ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఈరన్న సేవలో పార్టీకి ఎంతో అవసరమని తెలియజేశారు. ఈరన్న కుటుం బం నాటి నుంచి నేటి వరకు సీపీఐ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈరన్న కుటుంబానికి ఏ అవసరం వచ్చినా సీపీఐ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఈరన్న ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

ఇళ్లలో వర్షం నీరు

విశాలాంధ్ర- హొలగుంద : పంచాయతీలోని కుమ్మర వీధిలో భారీ వర్షానికి వర్షం నీరు కాలనీలో దూరడమే కాక ఇండ్లలో దూరి అపార నష్టం సంభవించింది. మండలంలో 8.2 ఎం ఎంవర్షం కురిసిందని తహశీల్దార్ హుస్సేన్ సాబ్ తెలిపారు . కలుషితంగ ఉండే వర్షం నీరు ఇండ్లలో చేరడంతో అనారోగ్యాల పాలో అవుతున్నామని దీనివల్ల తేళ్లు ,పాములు వర్షం నీటిలో కొట్టుకు వచ్చి ఇండ్లలో దూరుతున్నాయని ప్రజలు భయాందోళన చెందారు. మోకాలు లోతు నీటిలో నడుస్తున్నామని ప్రమాదవశాత్తు జారిపడితే మరణమే గతి అని ప్రజలు ఆరోపించారు. కొరిచే వంక పూడికతో నిండిపోయిందని వంకలో అక్రమ కట్టడాలు నిర్మించడం వల్ల వర్షం నీరు సక్రమంగా ప్రవహించక కాలనీలో దూరుతున్నాయని ప్రజలు వాపోయారు .వంకల్లో చెత్త చెదారాన్ని వేయడం వల్ల వర్షం నీటికి అడ్డంకిగా మారాయని ప్రజలు తెలిపారు .సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వర్షం నీరు ఇళ్లలోకి రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ను వివరణ కోరగా సమస్యను గుర్తించామని డ్రైనేజీ పూడికను తొలగించి గోడ కడితే నీరు కాలనీ ఇండ్లలోకి రాకుండా సమస్యను పరిష్కరించ వచ్చని .వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

11న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు లోని ఆదర్శ పాఠశాలకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 11వ తేదీ ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఆన్లైన్ ద్వారా 6వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు.

సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర - దేవనకొండబ రూరల్ : మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు మధు సూదన్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆలూరు నియోజక వర్గం అభివృద్ధి, ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు పై చర్చించారు.ఆయన మాట్లాడుతూ 2014,2019 ఎన్నికల్లో ఆలూరు నియోజక వర్గం లో వైసీపీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశామన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మండల ంలో వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన తనకు తగు ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని నాలుగేళ్ల పాలనలో ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నాడని కొనియాడారు. 2024 ఎన్నికల్లో వైసీపీ మరోసారి విజయఢంకా మోగించడం జరుగుతుందన్నారు. వైసీపీ బలోపేతం కోసం కృషి చేస్తున్న తనకు అవకాశం ఇస్తే ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

మంచినీటి బోరుకు మరమ్మతు చేయండి

విశాలాంధ్ర -హొళగుంద : మండల కేంద్రంలోని వీరశైవ లింగాయత స్మశానవాటికల్లో మంచినీటి బోరు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. శివారు కాలుని ప్రజలు మంచి నీటి బోరు ద్వారా నీటి దాహాన్ని తీర్చుకునేవారు . స్మశానవాటికల్లో శవ సంస్కారం జరిపిన తర్వాత సంప్రదాయం ప్రకారంగా కాళ్లు చేతులు శుభ్రం చేసుకోవడానికి మంచి నీరు కరువయ్యా య ని ప్రజలు పేర్కొన్నారు. మంచినీటి బోరు సక్రమంగా పని చేస్తే కాలేజీ విద్యార్థులు బాటసారులకు రైతులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని మంచినీటి బోరును వెంటనే సంబంధిత అధికారులు మరమ్మతులు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సలాం ఖాన్ ఎస్టీయూ భవన్ నందు ఘనంగా ఎస్టీయూ ఏపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షుడు యస్.గోకారీ అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న హాజరైనారు. జిల్లా అధ్యక్షులు యస్.గోకారి పతాక ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం స్వాతంత్రాని కి పూర్వం నిజాం నిరంకుశ పాలనకు వ్యతరేకంగా ఏర్పడి,ఎన్నో ఉద్యమాలు,ధర్నాలు,ర్యాలీలు, నిరసనలు,నిరాహార దీక్షలతో అప్రెంటిషిప్ రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు,300 హెచ్‌పీఎల్ ఎన్కాష్ మెంట్ ఉత్తర్వులు, పండిట్, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల ఉన్నతీకరణలో క్రియాశీలకమైన పాత్ర పోషించిందని అన్నారు. సీపీఎస్ రద్దు కోసం డిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసిందన్నారు.రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ఎస్టీయూ పని చేస్తుందని,.సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమన్నారు.ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణిలి కార్యక్రమం తదనంతరం రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో నిరాశ్రయులకు నిత్యావసర సరకులు బియ్యం,కందిపప్పు,ఆయిల్ పాకెట్స్, పండ్లు,బ్రెడ్ పాకెట్స్, కూరగాయలు పంపిణి చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే.జనార్ధన్, జిల్లా గౌరవ అధ్యక్షుడు సి.రమేష్,సీనియర్ నాయకులు షఫీ, సుధాకర్ గౌడ్,నాగరాజు,శ్రీధర్,ముర్తుజా వలి,మాదన్న, శేఖర్, ఉల్తప్ప, సుధీర్ నాగేశ్వర రావు,సురేష్,అనుమంతు, మురలీధర్, యాల్ల నాగరాజు, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - కృష్ణగిరి : రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెదేపా పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పత్తికొండ టిడిపి ఇన్చార్జి కేఈ శ్యాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంకాలం సొంత గ్రామమైన కంబాలపాడులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులో నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోను ఆయన తెలిపారు.భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడన్నారు. మేనిఫెస్టోను ఉన్న వాటిని గ్రామాల్లో ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి టిడిపిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. టిడిపి అభివృద్ధి చేసే పార్టీని ఆయన అన్నారు. వైసిపి పార్టీ నాయకులు దోచుకొని దాచుకోవడం తప్ప అభివృద్ధి తెలియదని ఆయన విమర్శించారు. కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు వచ్చి పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సాహెబ్ సాహెబ్ క్రిష్ణగిరి మండల అధ్యక్షులుమర్రి శ్రీరాములు ,వెల్దుర్తి మండల అధ్యక్షులు బలరాం గౌడ్, న్యాయవాది ప్రసాద్, రఫీ సాహెబ్, రాజేశ్వర్ గౌడ్, లక్ష్మీ శ్వరయ్య గౌడ్, ఐజయ్య, బజారి, పుల్లయ్య, గ్రామాల సర్పంచులు, క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డెలివరీ చార్జీల దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర - పత్తికొండ : గ్యాస్ సిలిండర్లపై డోర్ డెలివరీ చార్జీల దోపిడీని అరికట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న గ్యాస్ సిలిండర్లపై డెలివరీ చార్జీల దోపిడీని అరికట్టాలని కోరుతూ స్థానిక చదువుల రామయ్య భవనం లో మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని, సదస్సు జయప్రదానికై అధిక సంఖ్యలో మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దయ్య, హనుమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య, పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, ఏఐటియుసి తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, నాయకులు గుండు బాష, రామచంద్ర, రవి, మస్తా న్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలపై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ నందు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయాలని సెట్కూరు సిఈఓను కలెక్టర్ ఆదేశించారు.శుక్రవారం కర్నూలు నగరంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్, ఔట్ డోర్ స్టేడియంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఎంత మంది ఈత నేర్చుకోవడానికి వస్తారు అని సెట్కూరు సిఈఓను అడుగగా సుమారు 500 మంది 6 బ్యాచులుగా విభజించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈతకు అవసరమయ్యే నీటిని శుద్ధి చేసే కేంద్రం సక్రమంగా పని చేస్తుందా లేదా అడుగగా బాగానే పనిచేస్తుందని కలెక్టర్‌కు సిఈఓ తెలిపారు. స్నానపు గదులను పరిశీలించి వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలైన షవర్ హెడ్స్ ఎందుకు లేవు అని కలెక్టర్ అడుగగా స్నానపు గదులు నిర్మించి సుమారు చాలా సంవత్సరాలు అయిందని తెలుపగా వాటిని తొలగించి నూతన స్నానపు గదులు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సెట్కూరు సిఈఓను కలెక్టర్ ఆదేశించారు. ఓపెన్ షెడ్ నందు కూడా దుస్తులు మార్చుకునేందుకు తెరలు ఏర్పాటు చేయడంతో పాటు స్విమ్మింగ్ శిక్షణ కేంద్రాన్ని సుందరీకరణ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సిఈఓకు కలెక్టర్ సూచించారు. ఆవరణంలో కూడా ప్రకటనల ద్వారా ఆర్థికంగా కొంత లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ కు సిఈఓ తెలుపగా అందుకు తగిన విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. శిక్షణ కేంద్రంలోని శిక్షకులతో మాట్లాడుతూ ఈత నేర్పించడానికి అవసరమయ్యే వస్తువులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకొని చిన్నారులకు శిక్షణ ఇచ్చే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు.అనంతరం స్థానిక ఔట్ డోర్ స్టేడియంను కలెక్టర్ పరిశీలిస్తూ ఇక్కడ ఏ ఆటలకు శిక్షణ ఇస్తారు అని అడుగగా ఆర్చరీ, యోగ, ఫెన్సింగ్, స్కేటింగ్, వాలిబాల్ తదితర ఆటల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకులు ఉన్నారని సిఈఓ కలెక్టర్ కు వివరించారు. ఉదయాన్నే వాకింగ్ కోసం వచ్చే వారి వల్ల మైదానం చాలా వరకు రఫ్ అవుతుందని దాని వల్ల క్రీడాకారులకు చాలా ఇబ్బంది అవుతుందని కలెక్టర్ కు సదరు అంశం వివరించగా క్రీడాకారులకు ఒక సమయం, వాకింగ్ కోసం వచ్చే వారికి ఒక ప్రత్యేక సమయం కేటాయించడంతో పాటు ఔట్ డోర్ స్టేడియం నందు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని సిఈఓకు సూచించారు.క్రీడా సంస్థ ఆధ్వర్యంలో ఉన్న కాంప్లెక్స్ లులైన (గూడూరు, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు)లో ఉన్న షాపులు సరైన సమయంలో అద్దెలు చెలిస్తున్నారా లేదా అని అడుగగా సరైన సమయంలో అద్దె జమ అవుతుంది సిఈఓ కలెక్టర్ కు తెలిపారు. ఆదోని ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం 20శాతం వరకు నిర్మించి అపి వేయడం జరిగిందని కలెక్టర్‌కు తెలుపగా ఆదోని డెవలప్మెంట్ సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట సెట్కూరు సిఈఓ వివి.రమణ, క్రీడా సంఘాల ప్రతినిధులు, శిక్షకులు ఉన్నారు.

ఉప సర్పంచ్‌ని నిలదీసిన కాలనీవాసులు

విశాలాంధ్ర - మద్దికేర : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని కాలనీవాసులు మాట్లాడుతూ చంద్రన్న పిండి జిన్నా కాలనీవాసులు ఉప సర్పంచ్ భర్త ముష్టూరు రామాంజనేయులు లను ఆ కాలనీవాసులు నిలదీయడం జరిగింది కాలనీవాసి కె రాముడు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన ఈ రోడ్డు తలరాత మారడం లేదని ఎన్నికల సమయంలో ప్రతి పార్టీ నాయకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రోడ్డు వేయిస్తాము కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చలేదని ఈ రోడ్డు వెంబడి సర్పంచ్ ఉప సర్పంచ్ ఎంపీపీలు , మూడు వేల మేర జనాభా రాకపోకలు కొనసాగిస్తారని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నప్పటికీ కనికరించకపోవడంతో శుక్రవారం నాడు కాలనీవాసులు చందాలు వేసుకుని రోడ్డుకు అడ్డంగా ఎర్ర మట్టి కంపచెట్లతో ఆ దారిని దిగ్భంధించడం జరిగింది విషయం తెలుసుకున్న పంచాయతీ ప్రజాప్రతినిధులు అక్కడకు వచ్చి రోడ్డు పనులు చేపట్టడానికి మొదటగా రెండు నెలల సమయం కోరగా కాలనీవాసుల అంగీకరించకపోవడంతో ఒక నెలలోనే రోడ్డు పనులు చేపడుతామని హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు శాంతించి మట్టిని ముళ్ళ కంప ను తొలగించడం జరిగింది అన్నారు ఇచ్చిన సమయంలో పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కాలనీవాసులు సుంకన్న రాజు శకుంతలమ్మ లక్ష్మీదేవి సురేష్ నాగరాజు లక్ష్మన్న అన్నారు.

దౌర్జన్యంగా వ్యవసాయ బావి పూడ్చివేతకు ప్రయత్నం

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన వారం పద్మక్క ఈదుల దేవర బండ గ్రామానికి చెందిన టిడిపి నేత సుభాన్ ఆయన అనుచరుడు మద్దయ్య లకు చెందిన వ్యవసాయ బావిని రాత్రికి రాత్రి ప్రోక్లైన్ తో పూడ్చివేతకు చర్యలు తీసుకోవడంపై శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ417 సర్వే నెంబర్ లో 1.26 ఎకరాల విస్తీర్ణంలో వారం పద్మక్కకు పొలం ఉందని ఆ పొలానికి ఆనుకొని 393 %దీ1/ఆ% సర్వే నెంబర్ లో 4.47 ఎకరాల పొలం తమకు ఉందన్నారు.అయితే ఆమెకు సంబంధించిన పొలాన్ని సర్వేయర్ తో కొలత పెట్టి తీసుకోవాలని తెలిపామన్నారు. పొలం సమీపంలోని లక్షలాది విలువచేసే ప్రభుత్వ ఫారం ఫండ్ ను ప్రోక్లైన్ తో పూడ్చివేసి అంతటితో ఆగకుండా వ్యవసాయ బావిని సైతం పూడ్చి వేయడానికి ప్రయత్నం చేసింది. దీంతో ప్రోక్లైన్ డ్రైవర్ ను అడ్డుకొని పోలీసులకు సమాచారం తెలిపామన్నారు. కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు హత్య కేసులో ముద్దాయిగా ఉంటూ పెరోల్ బెయిల్ పై బయటికి వచ్చి దౌర్జన్యాలకు దిగడం సరైన పద్ధతి కాదని ఆమె నుండి తమకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్సై భూపాలుడును వివరణ కోరగా బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామన్నారు.

రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కావడం తథ్యం అని కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు తెలిపారు. డిసిసి అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గాల ఇన్చార్జులు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పదవులను ఆశించక ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు జోడోయాత్ర చేపట్టి వారి కష్టాలను తెలుసుకున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అన్నారు. తాను పార్టీలో కర్నూలు మున్సిపల్ చైర్మన్ గా ఎమ్మెల్సీగా డిసిసి అధ్యక్షులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు. ఒక దళితుడిని అని చూడక పార్టీ కోసం కృషి చేసిన తనకు అనేక పదవులు లభించడం జరిగిందన్నారు. పార్టీలో పని చేసే కార్యకర్త అంకితభావంతో పని చేయాలని ఆయన కోరారు. తన ఊహ వచ్చినా నాటి నుండి కాంగ్రెస్ పార్టీలో సుమారు 50సంవత్సరాలు పైగా పార్టీ సేవలు అందిస్తే, కొంతమంది నేతలు జీర్ణించుకోలేకపోయాం న్నారు. తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. తప్పని పరిస్థితుల్లో పార్టీ మారాను తప్ప, కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేకత కాదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ పార్టీలో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తల మనోభావాలను దెబ్బ తినకుండా వారితో మమేకమై పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. సుధాకర్ బాబుఏడాది పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని, కుల మతం వర్గం బేధం లేకుండా పార్టీకి పని చేసే వారిని గుర్తించి పదవులను అప్పగించి,ముందుకు సాగేలా ప్రజల మధ్య ఉండాలని అభినందనీయమన్నారు. కర్నూలు సిటీ అధ్యక్షులు జాన్ విల్సన్ ఆదోని ఇంచార్జి దేవిశెట్టి ప్రకాష్ డిసిసి ప్రధాన కార్య దర్శి ఖాసీంవలి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షు లు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ అమరేందర్‌రెడ్డి సిటీ మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజాహుస్సేన్, సిటీ మహిళా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, సిటీ ఎస్సీ సెల్ డబ్ల్యుసత్యరాజు, ఆలూరు కాంగ్రెస్ నాయకులు మహేంద్రనాయుడు, కాంగ్రెస్‌నాయకులు వెంకటస్వామి, సాంబ శివుడు,డేవిడ్‌పాల్ బివిసుబ్రహ్మణ్యం శివానంద్,అభి నాయుడు వసిబాషా సాంబశివుడు, ఐఎన్‌టి యు సి,కెఆ నందం, బిటి స్వామి,మహిళా కాంగ్రెస్ కె.వెంకటలక్ష్మి ఎల్లమ్మ,మద్దమ్మ, మొదలైన వారు పాల్గొన్నారు.

తరగతిగదులకు మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పెచ్చులు ఊడిన తరగతిగదులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ డిగ్రీ కళాశాల కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తరగతి గదులు పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకున్నాయని,దీనితో విద్యార్థులకు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ చదువులను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే పెచ్చులూడిన తరగతి గదులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రైతు భరోసా నెలసరి పత్రికను అందజేస్తాం

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రతినెల వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు నెలసరి రైతు భరోసా పత్రికను అందజేస్తామని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులతో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ సమావే శం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రతినెలా వ్యవసాయ శాఖ ద్వారా రైతు భరోసా నెలసరి పత్రిక అందజేయడం జరుగుతుందని అలాగే ప్రస్తుతం రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులకు కావలసినటువంటి అన్ని రకముల విత్తనములు వేరుశనగ, కందులు, జీలుగ, పిల్లి పెసర,ఎరువులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరిగింది. అని రైతులు సాగు చేయుటకు ముందుగానే ప్రభుత్వం రైతులకు కావలసినటువంటి అన్ని సిద్ధంగా ఉంచడం జరుగింది. వాటితో పాటుగా రైతులకు కావలసినటువంటి పరికరములు, డ్రిప్, స్పింక్లర్‌సు అలాగే ట్రాక్టర్ పరికరములు గురించి సభ్యుల సలహా మేరకు పై అధికారులకు నివేదిక పంపించడం జరుగుతుంది అని వాటిని బట్టి మనకు త్వరలో మంజూరు చేయిం చడం జరుగుతుంది అని ఆయన అన్నారు.మండల వ్యవసాయ అధికారితో పాటు అన్ని గ్రామాల ఆర్బికే సిబ్బంది, వ్యవసాయ సలహా మండల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : మండల పరిధిలోని ఎరిగేరి, తోవి గ్రామాలలోని పరిధిలోని సచివాలయాలను మండల పరిషత్ అధికారి సుబ్బరాజు శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల్లోని ఉద్యోగుల హాజరు పట్టికను, వైయస్సార్ బీమా, సిబ్బంది పని తీరుపై విచారించారు.ఎంపీడీవో మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చిన, ఇబ్బందులు వచ్చిన స్పందించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులపట్లనిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వ్యవసాయానికి ఉపాధిని అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర - ఆస్పరి : ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోనే కైరుప్పల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు కల్పిస్తున్న మౌలిక వసతులు గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కూలీలు దొరక్క రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధి హామీ పథకం కూలీలను వ్యవసాయ రంగం వైపు మళ్లిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకం పనులను కొనసాగించాలని, ఉపాధి కూలీకి దినసరి వేతనంగా ప్రతిరోజు 600రూపాయలు ఇవ్వాలన్నారు. ఉపాధి పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మిద్దె పైనుండి పడి ఇంటర్ విద్యార్థిని మృతి

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని తూర్పు బీసీ కాలనీకి చెందిన తేజస్విని ప్రమాదవ శాత్తు మెట్ల పైనుండి పడి మృతి చెందిన సంఘటన గూడూరులో చోటుచేసుకుంది. ఎల్లప్ప, భూలక్ష్మి దంపతులకు ముగ్గురు కూతుర్లు, ఒక్క కుమారుడు, సంతానం. వారిలో మొదటి సంతానం తేజస్వినిగూడూరు పట్టణంలో శ్రీసాయి వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో2023లో ఇంటర్ పూర్తి చేసింది. గత కొన్ని నెలల కిందట తేజస్వికి ఫిట్స్ రావడంతో అనారోగ్యంతో బాధపడుతుండేది. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తన ఇంటి ఎదురుగా ఉన్న ఇంటిపై ఉతికిన బట్టలు ఆరబట్టెందుకు వెళ్లిన తేజస్విని ఫిట్స్ కారణంగా మిద్దె పైనుండి కిందకు పడడంతో ఆమెకు తీవ్రగాయాలు అయ్యాయి.చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందింది. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గూడూరు ఇన్చార్జి ఎస్సై వీరయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.